# 1 ఆకారాలు - ఆకృతులు



షాలిని, రజని లకు బొమ్మలు గీయడమంటే ఇష్టం. వాళ్ల టీచర్ ఒక రోజు కుర్చీ బొమ్మను ఇంటి దగ్గర గీసి తీసుకురమ్మని అందరికీ తరగతిలో చెప్పింది.

మరుసటి రోజు షాలిని రెండు బొమ్మలను గీసి తెచ్చింది.

వాటిలో ఒక బొమ్మను రజని చూసి "ఇది కుర్చీ బొమ్మకాదు కదా?" అంది.

"అది కుర్చీ బొమ్మయే...!" అని షాలిని అంది

"మీరేం మాట్లాడు కుంటున్నారు?" అని టీచర్ వారిని అడిగింది.

రజని ఆ బొమ్మను టీచరుకు చూపింది.

*నిజంగానే షాలిని కుర్చీ బొమ్మే గీసిందా...? మీరేం అనుకొంటున్నారు?*



అది చూసిన టీచర్ "అది కుర్చీ బొమ్మే... పై నుండి చూసినపుడు కుర్చీ అలా కనిపిస్తుంది" అంది.

పూజ, రీనా కుర్చీ బొమ్మలను ఈ విధంగా గీసారు.





ముందు నుండి



ప్రక్క నుండి



మీరెపుడైనా కుర్చీని ప్రక్కలనుండి, పైనుండి, ముందునుండి చూసారా?

అన్ని వైపుల నుండి చూసినపుడు కుర్చీ ఒకే విధంగా కన్పిస్తుందా? వేరు వేరుగా కన్పిస్తుందా?

SCERT TELANGANA